గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 24-06-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-06-24 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-06-25 | 2022-06-26 | 2022-06-27 | 2022-06-28 | 2022-06-29 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 6.0 | 4.0 | 0.0 | 1.0 | 5.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 33.0 | 33.2 | 33.5 | 33.8 | 34.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.6 | 24.8 | 24.4 | 24.7 | 24.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 76 | 72 | 75 | 78 | 70 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 62 | 61 | 65 | 63 | 65 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.0 | 9.0 | 8.0 | 10.0 | 8.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 260 | 265 | 270 | 280 | 275 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 6 | 5 | 6 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం వేరుశనగ విత్తదలచిన రైతులు తప్పనిసరిగా రాక్సిల్ (టెబుకోనజోల్ + కార్బండిజెం) 1 గ్రా./కేజీ + ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. @ 1 మి.లీ./కేజీ విత్తనానికి చొ.న విత్తన శుద్ధి చేసి విత్తనాన్ని సిద్ధం చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

నారుమడులు మరియు పిలకదశలో వున్నవరిలో ఆకుముడుత నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా లీ నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • తేలికపాటివర్షసూచనమాత్రమే ఉన్నందున వరుసగా 4-5 రోజుల పాటు వర్షం కురిసి నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే వేరుశెనగ విత్తుకోవాలి • వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ 3 గ్రా./కేజి (లేక) టేబుకోనజోల్ 1 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు ఉండేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న లేక సజ్జ పంటలు విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |
| వరి | • ప్రస్తుతం నారు మడులు పోస్తున్న రైతులు కిలో పొడి విత్తనానికి 3 గ్రా. (లేదా) లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజెం కలిపిన ద్రావణంలో విత్తనాన్ని 24 గంటలు నానబెట్టి, 24 గంటలు మండె కట్టి మొలకెత్తిన విత్తనాన్ని నారు మడులలో చల్లుకోవాలి. |
| ఫింగర్ మిల్లెట్ | • ప్రస్తుతం అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున వర్షాధారంగా చిరు ధాన్యపు పంటలు విత్తే రైతులు జూన్ రెండో పక్షం నుంచి జులై మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. • విత్తే ముందు 10-12 గంటల సేపు గింజలు నానబెట్టి, ఆరబెట్టి పొలంలో పలుచగా వెదజల్లుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | • ప్రస్తుతం టమోట పంటలో వైరస్ తెగుళ్ళు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |